## కారుణ్య నియామకం పత్రాల అందజేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్దిపేట జిల్లాలో జిల్లా ప్రజా పరిషత్ ఏర్పాటు చేసినప్పటి నుంచి మొట్టమొదటి సారిగా సోమవారం 4 గురుకి కారుణ్య నియామకం కింద కార్యాలయ సహాయకులుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ నియామకం పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు పొందిన వారి తల్లిదండ్రులు గతంలో ఉద్యోగపరంగా జిల్లా పరిధిలో పని చేస్తూ మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు జిల్లా పరిషత్ ద్వారా జిల్లాలో ఖాళీగా ఉన్న మండలంలో పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని అమె తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కారుణ్య నియామకం పత్రాలను అందిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## మంత్రి కేటీఆర్‌ను సన్మానించిన రాజు

**సదాశివపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావును పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమా మిడి రాజు పూల బోకేను అందించిన సత్కరించారు. మంత్రి కేటీఆర్ సోమవారం జహీరాబాద్ పట్టణానికి వచ్చిన సందర్భం గా రాజు మంత్రిని కలిసి సన్మానించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై బిఆర్ఎస్ పార్టీ స్థితిగతులపై మంత్రి రాజును అడిగితెలుసుకున్నట్లు సమాచారం.



మంత్రి కేటీఆర్‌కు పూలబోకేను అందచేస్తున్న పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజు దృశ్యం



అంబేద్కర్ ఐకాన్ అవార్డు అందుకుంటున్న తిరుపతి

## అంబేద్కర్ ఐకాన్ అవార్డు అందుకున్న తిరుపతి

**నంగునూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** కరోనా నేపథ్యంలో సామాజిక సేవలో ముందుండి వివిధ కుటుంబాలకు ఆర్థిక, వైద్య, గృహ అసవరాల సామాగ్రి అందించి తన సేవా దృక్పథాన్ని చాటుకున్న అక్కెనపల్లి ఎంపిటిసి బెదురు తిరుపతికి అంబేద్కర్ ఐకాన్ అవార్డు దక్కింది. ఈ మేరకు సోమవారం హైదారాబాద్ రవీంద్ర భారతి మెయిన్ హాల్‌లో జరిగిన కీర్తి డాన్స్ అకాడమీ అంబేద్కర్ జయంతి, ఇంటర్నేషనల్ డాన్స్ డే కార్యక్రమంలో అతిథులు బూర్గుల మధుసూదన్, ఫిలిం డైరెక్టర్ బాబ్జి, మాజీ ఎమ్మెల్సీ రుద్రారాజు పద్మరాజు, న్యూమరాలజిస్ట్ దైవజ్ఞశర్మ, కీర్తి అర్ట్స్ అకాడమీ నిర్వాహకురాలు బిందు లిమా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

# ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేయడమేమిటి?

**-బిజెపి పాలిత రాష్ట్రాలలో ముస్లీంల రిజర్వేషన్లు రద్దు చేశారా**
**-ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే సహించం**
**-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):** భారతదేశానికి ఒక హోంమంత్రి హోదాలో ఉండి అమీత్‌షా ముస్లీం రిజర్వేషన్ రద్దు చేస్తామని బహిరంగ సభలో మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారతదేశంలో ప్రతి మతానికి, కులానికి భాషకు హక్కులు కల్పించిన రాజ్యాంగం మనదని, దేశ భద్రతను కాపాడే వ్యక్తి ప్రజలను రెచ్చగొట్టేవిధంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ముస్లీంల రిజర్వేషన్లు రద్దు చేశారా అని ఘాటుగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోని ముస్లీంల రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం అమీత్‌షా మాటలు చర్చనీయాంశంగా మారాయన్నారు. భారతదేశంలో హిందూ, ముస్లీం, క్రిస్టియన్ అందరూ సమానమేనని, దేశంలో మత కలహాలు సృష్టించేందుకు రాష్ట్రంలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. మతాల పేరుతో రాజకీయం చేస్తే సహించేదిలేదన్నారు.

### నేడు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరియు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుల ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 10 గంటలకు గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులతో సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. నేడు జరగబోయే ఈ సభలో 14 అంశాలపై ప్రతినిధులచే తీర్మాణాలు ప్రవేశపెడతామన్నారు. ప్రతి అంశాన్ని కూలంకశంగా చర్చించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కో-ఆప్షన్ సభ్యుడు ఉమ్మర్, మండల ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్నేషనల్ పోటీలకు విద్యార్థి కార్తిక ఎంపిక

**చైనాలో సాఫ్ట్ బాల్ క్రీడ ఆడనున్న కార్తిక**
**ఆర్థిక సహాయం చేస్తే దేశానికి పేరు తేస్తా**

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మారుమూల తండాలో పుట్టిన ఒ బాలిక సాఫ్ట్ బాల్ ఆటలో జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయిలో ఆడటానికి ఎంపికైందిఆ బాలిక. చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ తండాకు చెందిన రాజేశ్వరి, భాస్కర్‌ల పుత్రిక కార్తిక తూప్రాన్ పట్టణంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. చదువుతో పాటు ఆటలలో రాణిస్తున్న కార్తీకను గమనించిన పాఠశాల పీడి రేణుక సాఫ్ట్ బాల్ ఆటలో పూర్తి శిక్షణను అందించింది. నిర్మల్, ధర్మారం జిల్లాలో సాఫ్ట్ బాల్ ఆట ఆడి మంచి ప్రతిభను కనబర్చింది. జనవరి మాసంలో అండర్ 15 బాలికల సాఫ్ట్ బాల్ ఆటలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లాలో నిర్వహించగా తెలంగాణ రాష్ట్రం నుండి సాఫ్ట్ బాల్ ఆట ఆడి అత్యుత్తమ ప్రతిభను కనబర్చి నాలుగవ స్థానంలో నిలిచింది. మార్చి నెలలో భాగ్యనగరంలో అంతర్జాతీయ సాఫ్ట్ బాల్ ఎంపీకలు నిర్వహించగా కార్తిక దేశం నుండి ఆడటానికి ఎంపికైంది. జూన్ మాసంలో చైనా దేశంలో నిర్వహించే సాఫ్ట్ బాల్ ఆటలో కార్తిక ఆడనుంది. ప్రభుత్వ నుండి సహాయ సహకారాలందించాలని, చైనా దేశానికి వెళ్లి రావడానికి 2లక్షలకు రుపాయలకు పైగానే ఖర్చు అవుతుందని కార్తిక తెలిపింది.

## నేడు పిఎస్ఆర్ గార్డెన్‌లో బిఆర్ఎస్ ప్లీనరీ

**-సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ఈ నెల 25వ తారీఖున జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో బిఆర్ఎస్ ప్లీనరీ సమావేశం నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని పిఎస్ఆర్ గార్డెన్‌లో ఉదయం 10.30 గంటలకు ప్లీనరీ సమావేశం ఉంటుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌సి వెంకటరామిరెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తమ తమ వార్డులలో పార్టీ జండాలను ఆవిష్కరించి ప్లీనరీకి చేరుకోవాలని చింత ప్రభాకర్ వినతి చేశారు.

# రాబోయే రోజులు ఎలక్ట్రిక్ వాహనాలదే

## ఎలక్ట్రిక్ వాహనాల యూనిట్‌కు శంకుస్థాపనలో మంత్రి కేటీఆర్

**జహీరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాబోయే రోజులు ఎలక్ట్రిక్ వాహనాలే అని రాష్ట్ర ఐటి, భారీ పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణ శివారులోని మహీంద్రా ఆండ్ మహీంద్రా కంపెనీలో 1వేయి కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎలక్ట్రికల్ వాహనాల తయారీ యూనిట్‌ను జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్లాపురం శివకుఉమార్‌లతో కలిసి కర్మాగారం అధికారుల సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాలదే మార్కెట్‌లో పై చేయిగా నిలువనుందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వాడకంతో కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు ఇందన పొదుపు అవుతుందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను టైర్ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందన్నారు. రాష్ట్రంలోని ఆర్‌టిసి బస్సులతో పాటు వివిధ శాఖల్లో ఎలక్ట్రిక్ వహనాలను ప్రవేశపెడతామన్నారు. రాష్ట్రంలో తయారయ్యే ఎలక్ట్రిక్ వాహనాలను తెలంగాణ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఫలితంగా ప్రభుత్వానికే ఆదాయం పెదరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సాహించేందుకు టిఐ పాస్ చట్టం ద్వార కంపెనీలకు కేలం 15 రోజుల్లో అనుమతులు అందిస్తున్నామన్నారు. టిఐ పాస్ ద్వార 23వేల పరిశ్రమలకు అనుమతులు ఇచ్చినట్లు, 20 లక్షల వరకు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉంటేనే, శాంతి భద్రతులు కానవస్తేనే పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తారని గుర్తు చేశారు. వార్షిక పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రంలో దేశానికే దక్సూచిగా నిలుస్తోందన్నారు.

**పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు...**

జహీరాబాద్ ప్రాంతంలో మహీంద్రా కంపెనీతో పాటు నీమ్స్ కర్మాగారాల్లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహీంద్రా సీఈఓ సుమన్‌కు మంత్రి సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కుమార్, మహీంద్రా సీఈఓ లాజిస్టిక్ సుమన్ నాయక్, మహీంద్రా ప్రపంచ ప్రతినిధి వార్నర్, ఆటోమోటిక్ సీఈఓ రాజు గోయల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మహీంద్రా కార్మిక సంఘం అధ్యక్షులు చుక్కరాములు, కంపెనీ ప్రతినిధులు గోపాలకృష్ణ, ప్రదీప్‌గౌడ్, కార్మికులు పాల్గొన్నారు.




తయారీ యేనిట్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కేటీఆర్ దృశ్యం ఇన్‌సెట్‌లో ఎలక్ట్రిక్ ఆటోను నడుపుతున్న మంత్రి కేటీఆర్ దృశ్యం

# పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది



వడగళ్ల వానతో నష్టపోయిన వరి పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్

**కొమురవెల్లి, చేర్యాల మండలాల్లో రెండు వేల ఎకరాలలో వరి పంట నష్టం**
**నష్టపోయిన వరి పంటలను పరిశీలించిన కలెక్టర్**

**కొమురవెల్లి/చేర్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** వడగళ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన పంటలను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సోమారం పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొమురవెల్లి మండల పరిధిలోని ఐనాపూర్, పోసాన్‌పల్లి, చేర్యాల మండల పరిధిలోని పెద్దరాజ్‌పేట, పోతిరెడ్డిపేట గ్రామాల్లో పర్యటించి వడగళ్ల వానతో నష్టపోయిన వరి పంట పొలాలను ఆయన వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు అదేశాల మేరకు గత రెండు రోజులుగా జిల్లాలో వడగళ్ల వానతో నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగిందన్నారు. కొమురవెల్లి, చేర్యాల మండలాల్లో వడగళ్ల వానతో వరి పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన నష్టపోయిన వరి పంటల వివరాలను సేకరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రెండు మండలాల్లో 12 నుంచి 15 గ్రామాల్లో వరి పంట నష్ట వివరాలను పారదర్శపద్ధతిలో సేకరించడం జరుగుతుందన్నారు. దెబ్బ తిన్న వరి పంట వివరాలను, విస్తీర్ణ, సర్వే నంబర్ వారిగా రెండు రోజుల్లో గ్రామ పంచాయతీలో అతికిస్తారని తెలిపారు. అలాగే మామిడి తోటలకు సైతం తీరని నష్టం జరిగిందని ఉద్యానవనశాఖ అధికారులు వివరాలను సేకరిస్తారని తెలిపారు. చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మరమ్మత్తు చేయాలని విద్యుత్‌శాఖ అధికారులను అదేశించినట్లు తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం దాదాపుగా 2 వేల ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగినట్లు తెలుస్తుందన్నారు. ప్రభుత్వం ఎ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా అందరికి న్యాయం చేస్తుందన్నారు. అయన వెంట వ్యవసాయశాఖ, రెవెన్యూ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఫిర్యాదుదారుల నుండి వినతులు స్వీరిస్తున్న కలెక్టర్ రాజర్షిషా



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**మెదక్ అర్బన్, ఏప్రిల్24 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి 70 వినతులను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా ధరణి, భూ సమస్యలకు సంబంధించి వచ్చిన వినతులపై స్పందిస్తూ తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఆస్తి తగాదాలు, వివాదాలకు సంబంధించి పోలీస్ వారిని, న్యాయస్థానాన్ని ఆశ్రయించవలసిందిగా ఫిర్యాదిదారులకు సూచించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు, పింఛన్లు, జిల్లా పంచాయితీ అధికారి, అటవీ శాఖ, మున్సి పాలిటీ, ఎస్సీ సంక్షేమం, నీటి పారుదల తదితర శాఖలకు సంబంధించి వచ్చిన వినతులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ వాటిని పరిశీలించి నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరిస్తూ ప్రజావాణి వెబ్‌సైట్‌లో అప్డేట్ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ నూతన కలెక్టరేట్‌లో వివిధ శాఖల విభాగాల కోసం పార్టిషన్స్ ఏర్పాటు చేయుటకు గాను తమ శాఖల్లో ఉన్న ఇంటరెస్ట్ నిధులను తక్షణమే జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని కోరారు. వివిధ పెద్ద పెద్ద శాఖల ఏర్పాటులో పార్టిషన్స్‌కు నిధులు అవసరమున్నాయని, త్వరగా అందజేస్తే తగు ఆమోదం ఇచ్చి ఆర్ అండ్ బీ శాఖ ద్వారా వేగవంతంగా పనులు చేపట్టనున్నామని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని సమీక్షిస్తూ మండల ప్రత్యేక అధికారులు కంటి వెలుగు శిబిరాలను సమర్థవంతంగా నడుస్తున్నాయో, లేదో క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. నేత పరీక్షల చేయించుకున్న వారికి రీడింగ్ అద్దాలు, మందులు వెంటనే అందించేలా చూడాలని, అవసరమైన స్టాక్‌ను భౌతికంగా పరిశీలించారు. సంబంధిత శాసన సభ్యుల అంగీకారంతో వారం రోజుల్లోఆ జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా కేంద్రాలను ప్రతి రోజు సందర్శించి నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా ధాన్యం తెచ్చేలా రైతులకు అవగాహన కలిగించాలని, అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వేసవి దృష్ట్యా రైతులకు ఇబ్బంది కలగకుండా షామియానా, మంచి నీరు ఏర్పాటు చేయాలని, లారీల సమస్య ఉత్పన్నం కాకుండా మానిటరింగ్ చేస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయితీ నర్సరీల్లో జెర్మినేషన్ పరిశీలించాలని, షెడ్ నెట్ ఉండేలా చూడాలని, ప్రతి మొక్క బ్రతికేలా నీరు పోయాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా అటవీ అధికారి, డీఆర్‌డీవో, డీపీవోలను సంప్రదించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో అధికారులు శ్రీనివాస్‌రావు, రవి ప్రసాద్, రాజేంద్రప్రసాద్, కమలాకర్, రజాక్, శ్రీనివాస్‌గౌడ్, జెంలా నాయక్, సుధాకర్, నాగరాజు, సార శ్రీనివాస్, బ్రహ్మజీ, ఇందిర, కరుణ, శశి భూషన్, కలెక్టరేట్ ఏవో యూనుస్ అధికారులు పాల్గొన్నారు.

### సిద్దిపేట కలెక్టరేట్‌లో..

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని ప్రజలు ఎంతో నమ్మకంతో తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రజావాణికి వస్తుంటారని ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా న్యాయం చేయాల్సిన అవసరం అధికారులపై ఎంతైనా ఉందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణి దరఖాస్తులను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించినప్పుడే అధికారులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఅర్వో లక్ష్మీ, వివిధశాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్, ఎమ్మెల్యేలతో కలిసి మంజీరలో పూజలు చేస్తున్న కాశీనాథ్ బాబ

## ఘనంగా కొనసాగుతున్న కుంభమేళ

**-హాజరైన కలెక్టర్, ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్లు**

**న్యాల్‌కల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** గల గల మంటూ ప్రవహిస్తున్న మంజీరా నది తీరంలో సోమవారం మంజీరా (గరుడ గంగ) కుంభమేళ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని రాఘవాపూర్ గ్రామ శివారులో ప్రవహిస్తున్న మంజీరా నది తీరంలో (పంచవటి క్షేత్రం) సోమవారం నుంచి మే 5వ తేదీ వరకు కుంభమేళ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. కుంభమేళ ఉత్సవాలు ఘనంగా ముగిసేలా ప్రభుత్వం తగు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్, జహీరాబాద్, నారాయనఖేడ్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు, మహారెడ్డి భూపాల్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపూర్ శివకుమార్‌లు హాజరు కాగా సకల మత స్థాపిత సద్గురువు, పంచవటి క్షేత్ర వ్యవస్థాపకులు కాశీనాథ్ బాబ ఆధ్వర్యంలో ధ్వజారోహణం, మంజీరాలో పూజా కార్యక్రమాలు నిర్వహించి కుంభమేళను ప్రారంభించారు. కుంభమేళకు చేరకున్న భక్త జనులు మంజీరాలో పుణ్య స్నానాలు ఆచరించి పంచవటి క్షేత్రంలోని ఆలయాలను దర్శించుకున్నారు. ఆయా ప్రాంతాల భక్తులు బోనాలతో ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నారాయణఖేడ్ డిపో నుంచి జహీరాబాద్ డిపోకు (కుంభమేళ గుండా) ప్రత్యేకంగా అదనపు బస్సు ట్రిప్పులను నడిపించడంతో ప్రయాణీకులు సునాయాసంగా కుంభమేళకు చేరుకునే అవకాశం కల్గింది.

## సిఎం కెసిఆర్ పోస్ట్ కార్డులు పంపిన పంచాయతీ కార్యదర్శులు



పోస్ట్ కార్డులను చూపుతున్న పంచాయతీ కార్యదర్శులు

**గజ్వేల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):** పంచాయతీ కార్యదర్శుల పోస్టులను రెగ్యులరైజేషన్ చేయాలని సోమవారం ఎంపిడిఓ కార్యాలయం వద్ద రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు తమ కార్యాచరణలో భాగంగా గజ్వేల్ మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సిఎం కెసిఆర్‌కు పోస్ట్ కార్డులను పంపి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు హజారొద్దీన్ మాట్లాడుతూ తాము రాసిన పరీక్ష నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా తమను రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని, సిఎం కెసిఆర్‌ను కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షులు సంధ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మెరుగైన రవాణా ఉంటేనే ప్రజలకు సౌకర్యం

**-జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**మెదక్ రూరల్, ఏప్రిల్24 ప్రభాతవార్త:** మెరుగైన రవాణా సౌకర్యం ఉంటేనే ప్రజలకు దూరపు ప్రయాణం తగ్గి సుఖమయ ప్రయాణం చేస్తారనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం, పునరుద్ధరణ పనులకు నిధులు కేటాయించిందని, ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నర్సాపూర్ నియోజకవర్గ రోడ్ల పనులకు గుర్తించి ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ తొందరగా పనులు ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. అలాగే నర్సాపూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు, మురుగు కాలువలు, డంపింగ్ యార్డు తదితర పనులపై అంశాల వారీగా సమీక్షించారు. స్పెషల్ డెవెలప్మెంట్ ఫండ్, 15వ ఆర్థిక కమీషన్, సీఎస్ఎస్ నిధులు వంటి పథకాల క్రింద నియోజకవర్గంలో సుమారు 83 కోట్లతో 71 రహదారుల నిర్మాణం పనులు చేపట్టుటకు అనుమతులు రాగా, కొన్ని పనులు మాత్రమే పూర్తయ్యాయని, పూర్తికాని పనులకు టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయాలని కోరారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా 19 కోట్ల 75 లక్షల వ్యయంతో 39.5 కిలోమీటర్ల చేపట్టిన బీటీ రోడ్డు పునరుద్ధరకు టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పంచాయితీ రాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, ఆర్ అండ్ బీ డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు చంద్రాగౌడ్, అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్, కౌడిపల్లి తహశీల్దార్లు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## 30వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ రిలే దీక్షలు

### గురువారం నాడు రామాయంపేట బంద్‌కు పిలుపు



రెవెన్యూ దీక్షలో జేఏసీ నాయకులు

**రామాయంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త ః**

రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 30వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఒకప్పుడు తాలుకాగా, అసెంబ్లీ నియోజకవర్గంగా ఉన్న రామాయంపేట ఎంతో కళకళలాడుతుండేదని, కానీ నేడు ఒక చిన్న మండలంగా మిగిలిపోవడం జరిగిందన్నారు. కనీసం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయితే పూర్వ వైభవం వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీకి, ఒక వర్గానికి సంబంధించిన దీక్షలు కాదని ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అని ప్రభుత్వం గుర్తించి, వెంటనే రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారన్నారు. అంతే కాకుండా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై చేస్తున్న నిరసనలో భాగంగా ఈనెల 27న గురువారం నాడు రామాయంపేట పట్టణ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ బంద్‌లో పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, కుల సంఘాలు, యువజన సంఘాలు అందరూ పాల్గొని బంద్ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల కారణంగా రైతన్నలు నష్టపోకుండా

### -వడ్ల కొనుగోలు కేంద్రాలు తొందరగా ప్రారంభించాలి

### -బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త ః**

అకాల వర్షాల కారణంగా ఆరుగాలం కష్టించి పంట చేతికొచ్చే సమయానికి రైతన్నలు నష్టపోతున్నారని, వారు నష్టపోకుండా ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాలు తొందరగా ప్రారంభించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు జంగంపల్లి శంకర్‌గౌడ్ కోరారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ పంట కోతలు మొదలైన గాని కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదన్నారు. వడ్ల కొనుగోలు ఆలస్యం అయితే ఈ అకాల వర్షాల కారణంగా రైతులు కష్టపడి పండించిన పంట కొనుగోలులో ఇబ్బంది పడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో వరి కోతలు ప్రారంభించి 20 రోజులు కావస్తుందని, చాలామంది రైతులు ధాన్యాన్ని పట్టణంలోని మార్కెట్ కమిటీకి ధాన్యాన్ని తరలించడం జరిగిందన్నారు. రెండు రోజుల క్రితం పడిన అకాల వర్షం కారణంగా వడ్ల కుప్పల దగ్గర రైతులు తిప్పలు పడుతున్నారన్నారు. గతంలో కూడా చాలామంది రైతులు భారీ వర్షాల కారణంగా చేతికొచ్చిన పంట వర్షంలో తడిసి మొలకలు వచ్చిన సంగతి అందరికీ తెలుసన్నారు. పంట పండించిన రైతులు నష్టపోతే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని, ఇకపై కొనుగోలు ఆలస్యం చేయకుండా రైతుల మేలుకోరి, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం, అటు జిల్లా అధికారులు వెంటనే రామాయంపేటలో కొనుగోలు కేంద్రాలు తక్షణమే ప్రారంభించాలని ఆయన కోరారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### - జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి



ముంగాజిపల్లి ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి

**రాయపోల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ ఉన్నత పాఠశాలలో, ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్టాతులైన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పిస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు.ఆయా పాఠశాలల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సంధ్యారాణి, స్వామి, మాజి మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్‌గుప్తా, హెచ్‌ఎంలు సత్తయ్య, శివలింగం తదితరులు పాల్గొన్నారు

### అకాల వర్షాలతో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి : ఏఓ నాగేందర్‌రెడ్డి

**మర్కుక్, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త):**

అకాల వర్షాలతో పంటలను నష్టపోకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మర్కుక్ మండల వ్యవసాయాధికారి టి.నాగేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వరి పొలాలు, ఆయిల్‌ఫామ్ తోటలను ఏఓ నాగేందర్‌రెడ్డి ఉద్యాన శాఖ అధికారి సౌమ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పొలాలు పాలు పోసుకునే దశ నుంచి గింజ గట్టి పడే దశలో ఉన్నాయని, ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల వల్ల కాండం కుళ్ళిపోవడం, గింజ నల్లబడడం జరిగే అవకాశం ఉందన్నారు. కావున రైతులు నేలపై ఒరిగిన వరి పంటను పైకి లేపి జడ చుట్లు వేసుకోవాలని, గింజ గట్టి పడే దశలో ఉండే వరిపై 50 గ్రాముల ఉప్పును లీటర్ నీటితో కలిసి పిచికారి చేసినట్లయితే గింజ రంగు మారదన్నారు. వరి పూత, పాలు పోసుకునే దశలో ఉన్నట్లయితే హెక్సాకొనజోల్ లేదా ప్రాఫికొనజోల్ అనే మందును ఒక గ్రాము లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రజినీకాంత్, విష్ణువర్ధన్, రైతులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు ఎత్తివేయాలి

### -వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ మల్లిఖార్జునరెడ్డి

**హుస్నాబాద్,ఏప్రిల్25,ప్రభాతవార్త**

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలపై బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు బనాయిస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అయిలేని మల్లిఖార్జునరెడ్డి మండిపడ్డారు. మంగళవారం రోజున పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో షర్మిల అరెస్టును నిరసిస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగులకు న్యాయం చేయాలని షర్మిల పోరాటాలు నిర్వహిస్తుంటే వారికి న్యాయం చేయకుండా శాంతియుతంగా పోరాటం చేస్తున్న తనపై కేసులు పెట్టండం సిగ్గుచేటన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ బృతితో పాటు ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గూడ భాస్కర్‌రెడ్డి,మంద జానకిరామ్‌రెడ్డి,రాజిరెడ్డి,రవిందర్‌రెడ్డితో పాటు కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి తరలిన జగదేవ్‌పూర్ నాయకులు

**జగదేవ్‌పూర్, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త):**

జగదేవ్‌పూర్ మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల నుండి మంగళవారం గజ్వేల్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉంటారని, తెలంగాణ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, ప్రతి కార్యకర్త గ్రామాల్లోని ప్రజలు బిఆర్ఎస్ పార్టీవైపే ఉన్నారని అన్నారు.



కౌడిపల్లిలో పంచాయతీ కార్యాలయం సమీపంలో టిఆర్ఎస్ జెండావిష్కరణ చేస్తున్న మండల పార్టీ అధ్యక్షులు సార రామ గౌడు



బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజవాడ నాగరాజు



కాట్రియాలలో జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ అధ్యక్షుడు బసవయ్య



మర్కుక్‌లో బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న నాయకులు



ఆర్అండ్ఆర్ కాలనీ మామిడ్యాలలో జెండా ఆవిష్కరిస్తున్న వీరేశంగౌడ్

# ఘనంగా బిఆర్ఎస్ జెండా పండుగ

**కౌడిపల్లి మండలంలో ..**

**కౌడిపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మండలంలో బిఆర్ఎస్ పార్టీ 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జెండావిష్కరణ చేశారు. కాగా కౌడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్ జెండావిష్కరణ చేశారు. అనంతరం తల్లి తెలంగాణ గేయం ఆలపించి, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సార రామాగౌడ్ మాట్లాడుతు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో లేవన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు చంద్రం క్రిష్ణాగౌడ్, ఎంపిపి రాజునాయక్, మండల కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ హైమద్, మహమ్మద్‌నగర్ సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్న చిన్నంరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి కౌడ శ్రీనివాస్‌గుప్తా, నాయకులు చిలుముల రాజురెడ్డి, మాటూరి శాకయ్య, ముదిరాజు సంఘం అధ్యక్షులు భుజిరంపేట మల్లేశం, గౌడిచర్ల పాండు, అమర్ సింగ్, డాక్టర్ పురుషోత్తం, ఇ. కిషన్, కుమ్మరి లక్ష్మణ్, దర్జి చంద్రం, దర్జి సత్యనారాయణ, మోతీలాల్ గౌడు, కుర్మ శేఖులు, సంతోష్, కౌడిపల్లి ముదిరాజ్ సంఘం గౌరవ సలహాదారుడు భుజిరంపేట యేల్లం, శెట్టయ్య, జగన్, తిరుమల్లేశ్‌లతోపాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**రామాయంపేట మున్సిపాలిటీలో ..**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త ః**బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం రామాయంపేట మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో పార్టీ అధ్యక్షుడు గజవాడ నాగరాజు పార్టీ గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నేతృత్వంలో కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, సొసైటీ చైర్మెన్ బాదె చంద్రం, మున్సిపల్ కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాట్రియాలలో....ః**

రామాయంపేట మండల పరిధిలోని కాట్రియాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను గ్రామ పార్టీ అధ్యక్షుడు మైలారం బసవయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మైలారం శ్యాములు, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిరుపేదలకు అండగానిలుస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్, నాయకులు స్వరూప, సాయిరెడ్డి, శ్రీశైలంరెడ్డి, బిక్షపతి, బాబు నాయక్, చందర్‌నాయక్, జత్య నాయక్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో**

**మర్కుక్, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీ స్థాపించి సంవత్సరం కావడంతో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్కుక్‌లో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ భాస్కర్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, కొండపోచమ్మ డైరెక్టర్ మాధవరెడ్డి, ఆత్మ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, వంటిమామిడి మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్, వార్డు సభ్యులు బాపురెడ్డి, నాయకులు సాయిని మహేష్, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌గౌడ్, రాంరెడ్డి, రవి, అనిల్, స్వామి, సాయిరెడ్డి, బంగ్ల బాషి, నాగిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాములపర్తిలో జెండా ఆవిష్కరించిన ప్రతాప్‌రెడ్డి**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలు పార్టీ నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాచారం చైర్మన్ హరిపంతులు, బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య, నాయకులు పిట్ల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో..**

**గజ్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి జరిగిందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య పేర్కొన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు వార్డులో అధ్యక్షుడు మల్లేశం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని, సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చొరవతో మున్సిపాలిటీ 50 సంవత్సరాల అభివృద్ధిలో ముందుందన్నారు. అలాగే మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో స్థానిక కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. 4వ వార్డులో పంబాల అర్చనశివకుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించి పార్టీకి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పంబాల శ్రీనివాస్, ఎల్లం, ఎజాయిస్, అంజద్, ముఖేష్, నిర్మల్, మహేందర్, మంగలి స్వామి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు. 15వ వార్డులో తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బీసి కమ్యూనిటీహాల్ వద్ద బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు దాకని బిక్షపతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుమ్మ నర్సింలు, కుర్రె సాయిరెడ్డి, నాచారం డైరెక్టర్ మామిడి నరేష్‌గౌడ్, మండల యాదవుల సంఘం అధ్యక్షుడు కొనమైన కన్నాయాదవ్, మన్నె వెంకటేష్, పిఏసిఎస్ డైరెక్టర్ మల్లేశంగౌడ్, బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కదుల్ల ఎల్లేశం, ప్రొద్దుటూరి శ్రీనివాస్, డాక్టర్ రాజు, ఉడుగుల నవీన్, గుండు మల్లేశం, శ్రీనివాస్, గుండు చంద్రశేఖర్, మల్లేశం, దేవేందర్, మన్నె వెంకటేష్, సాయిబాబా,మంగలి పాండే పాల్గొన్నారు.

**ములుగు మండలంలో**

**ములుగు, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొడూరు భూపాల్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నాయకులు, పార్టీ శ్రేణులు జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ మామిడ్యాలలో గ్రామ అధ్యక్షుడు బబ్బూరి వీరేశంగౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఆలోచనలతో రూపుదిద్దుకున్న ప్రతి పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఈ సంక్షేమ పథకాలను దేశం అంతటా విస్తరించి అభివృద్ధి పరిచేందుకు సిఎం కెసిఆర్ కంకణబద్ధులై ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి తన్నీరు జాన్, బయ్యారం వెంకటేష్, పొట్ట స్వామి, సిల్వేరు బాలయ్యల ను భూపాల్‌రెడ్డి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తయ్యాచారి, ఆరె సత్తయ్య, నరేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పొట్ట సైదయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి గవర్నర్ మోకాలు అడ్డు

**-గవర్నర్ చర్యతో గజ్వేల్ కూడా నష్టపోయింది**

**-సిఎం కెసిఆర్ విక్టరీ కాదు హిస్టరీ సృష్టించారు**

**-రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**గజ్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గవర్నర్ తమిళిసై మోకాలు అడ్డు వేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ వ్యవస్థను భ్రష్టుపట్టిస్తూ మంగళవారం గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల సభ నిర్వహించారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి హరీష్‌రావు ప్రసంగించారు. గవర్నర్ వ్యవస్థను నీరుగారుస్తున్న ప్రధాని నరేంద్రమోడి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని సైతం అడ్డుకునేందుకు వెనుకాడడంలేదని, రాష్ట్ర సర్కార్ సుప్రీంకోర్టు గడప తొక్కితే స్పందించని రాష్ట్ర గవర్నర్ తమిళిసై వద్ద ఉన్న బిల్లులను వివిధ కారణాలు చూపుతూ సుప్రీంకోర్టు తీర్పుకు ఒకరోజు ముందే వెనక్కి పంపినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిన గవర్నర్ వ్యవస్థను చెప్పుచేతల్లో ఉంచుకుంటున్న ప్రధాని నరేంద్రమోడి వేధించడమే పనిగా పెట్టుకోగా ఇప్పటి వరకు జరిగిన అన్యాయాన్ని గవర్నర్ ఏ విధంగా పూడ్చుతారని రాష్ట్ర మంత్రిగా కాకుండా ఉద్యమకారునిగా నిలదీస్తున్నట్లు మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో చరిత్ర తిరగరాస్తున్న సిఎం కెసిఆర్‌ను అడ్డుకునే సత్తా ఎవరికీ లేదని, రాబోయే రైతు సర్కార్ కోసం దేశ వ్యాప్తంగా కెసిఆర్ పర్యటించి బిజెపి ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగట్టనున్నట్లు స్పష్టం చేశారు. దమ్ముంటే దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోడి తెలంగాణ రాష్ట్ర పథకాలను అమలుచేయాలని, అప్పుడే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే విలువ ఉంటుందన్నారు. దేశంలోనే అద్భుత పథకాలకు రూపకల్పన చేసిన ఘనుడు సిఎం కెసిఆర్ అని, గజ్వేల్ ప్రజల రుణం తీర్చుకునేందుకు చక్కటి ప్రగతి సాధించినట్లు స్పష్టం చేశారు. దేశ సంపదను ఆదానీ, అంబానీలకు కట్టబెడుతూ కేంద్ర సర్కార్‌ను దివాలా తీయిస్తున్న మోడి చర్యలతో ఇక్కడ యువత ఆందోళనతో విదేశాలవైపు వెళ్తున్నారన్నారు. గవర్నర్ చర్యతో గజ్వేల్ సైతం నష్టపోయిందని, ఫారెస్ట్ యూనివర్సిటీ అభివృద్ధికి అడ్డంకిగా మారడం దురదృష్టకరమన్నారు. సిఎం కెసిఆర్ ఆలోచనలకు ప్రతిరూపంగా గజ్వేల్ అభివృద్ధి నిలిచిందని, కొత్త చరిత్రను సృష్టించిన ఆయనకు గజ్వేల్ ప్రజలు అండగా నిలిచి ఆదరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వెంకటేశ్వర్లు, మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్‌గౌడ్, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గజ్వేల్, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్‌లు ఎన్‌సి.రాజమౌళి, రవీందర్‌గౌడ్, గజ్వేల్, వంటిమామిడి ఏఎంసి చైర్మన్‌లు మాదాసు శ్రీనివాస్, జహంగీర్, మాజీ కార్పోరేషన్ చైర్మన్‌లు భూంరెడ్డి, ఎలక్షన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్‌లు కృష్ణారెడ్డి, రంగారెడ్డి, రైతుబంధు రాష్ట్ర డైరెక్టర్ దేవి రవీందర్, వివిధ మండలాల ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగనాయకస్వామి రథోత్సవం

**మర్కుక్, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త):**

మండలకేంద్రమైన మర్కుక్‌లో రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరిరోజు మంగళవారం ఉదయం ఆలయంలో శ్రీ గోదా రంగనాయకస్వామి వారికి ప్రత్యేక పూజలు, వ్రతం, హోమాలు నిర్వహించి ఆలయ గర్భగుడి నుండి వేద పండితుల మంత్రోశ్చరణలు, డప్పు చప్పుళ్ళ మధ్య స్వామివారి విగ్రహాలను రథంపై అధిష్టింపజేసి భారీ భక్తజనం మధ్య కన్నుల పండువగా వీర హనుమాన్ దేవాలయం వరకు భక్తుల జయజయ ధ్వానాల మధ్య రథాన్ని ఊరేగించారు. ఆలయ ప్రాంగణం, గ్రామ పురవీధులు ఓం నమో రంగనాకయ, హర హర విష్ణుమూర్తి శంభోశంకర అంటూ రంగనాయకస్వామి నామ స్మరణతో మారుమ్రోగాయి. శ్రీదేవి భూదేవి సహిత రంగనాయకస్వామి రథాన్ని లాగడానికి భక్తులు పెద్దసంఖ్యలో పోటీపడ్డారు. రథోత్సవ దర్శనంతో సర్వ పాపాలు పోయి కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల అపార నమ్మకం. మంగళవారం రథోత్సవంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రంలు హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, ఆలయ కోశాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ భాస్కర్, ఉపసర్పంచ్ భారతమ్మ, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బిక్షపతి, సభ్యులు సుధాకర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఆలయ పూజారులు మాధవశర్మ, కార్తిక్‌శర్మ, మాజీ సర్పంచ్ మల్లేశంగౌడ్, కొండపోచమ్మ డైరెక్టర్ మాధవరెడ్డి, వార్డు సభ్యులు బాపురెడ్డి, ఆత్మ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, వంటిమామిడి మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, అనిల్, పాపోళ్ళ రాజు, స్వామి, సతీష్‌గౌడ్, ప్రవీణ్, నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బాల్‌నర్సయ్యగౌడ్, భక్తులు పాల్గొన్నారు.



మర్కుక్‌లో రంగనాయకస్వామి రథోత్సవ ఊరేగింపు దృశ్యం

## గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిని వరించిన గ్రేడ్-1 బిఎఫ్‌హెచ్ఐ అక్రిడిటేషన్

**గజ్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త):**

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మా ప్రోగ్రామ్ గైడెన్స్ అనుసరించి ప్రపంచ ఆరోగ్య సంస్థ పది పద్ధతులలో ఆసుపత్రులలో తల్లి పాల అములుపై బ్రెస్ట్ ఫిడింగ్ హస్పిటల్ ఇనిషియేటివ్ (బిఎఫ్‌హెచ్ఐ) మరియు బ్రెస్ట్ ఫిడింగ్ ప్రమోషన్ ఆఫ్ నెట్వర్క్ ఆఫ్ ఇండియా తల్లి పాలను ప్రోత్సహించు పద్ధతిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి గజ్వేల్‌ను ఎక్స్‌టెర్నల్ అసెసోర్ డాక్టర్ వినోద్ ఉన్నమ్ గత నెల 28న ఆసుపత్రిని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు పట్టించడం, ముర్రు పాల ఉపయోగాలు, పాలు పట్టించే విధానాలు ఆసుపత్రిలో పిడియాట్రిషియన్, గైనకాలజిస్ట్, లాక్టేషన్ వర్కర్లను సిస్టర్‌లను అడిగి రికార్డ్ చేసుకున్నారు. ఆసుపత్రి యందు ఐఎంఎస్ చట్టం అమలు అప్పుడే పుట్టిన బిడ్డకు పాలు పట్టించే విధానం, ఇతర పనితీరు, తల్లిపాల ప్రాముఖ్యత నిర్వహణ గర్భిణిలు, బాలింతలు, తల్లులకు సిస్టర్‌లు అందిస్తున్న కౌన్సిలింగ్ విధానాలపై ఢిల్లీకి రిపోర్ట్ అందించారు. దానిని బేస్ చేసుకొని గ్రేడ్-1 అక్రిడిటేషన్ ఆసుపత్రికి అందించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయికిరణ్ తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో బిఎఫ్‌హెచ్ఐ అక్రిడిటేషన్ పొందిన ఆసుపత్రుల్లో గజ్వేల్ ఆసుపత్రి మూడవదని, ఇది మూడు సంవత్సరాల కాలపరిమితి ఉంటుందన్నారు.

## వరి పంటను పరిశీలించిన ఎఫ్‌డిసి చైర్మన్

**జగదేవ్‌పూర్, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త):**

జగదేవ్‌పూర్ మండల పరిధిలోని మునిగడప గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి వరి పంట దెబ్బతినడంతో విషయం తెలుసుకున్న ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మంగళవారం జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లతో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట వడగండ్ల బీభత్సంతో తీవ్ర నష్టం జరగడం బాధాకరమని, వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందేవిధంగా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా మండలంలోని దౌలాపూర్, చాట్లపల్లితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వడగండ్ల వర్షం కురువడంతో పలు రకాల పంటలు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. మండలంలోని దౌలాపూర్ గ్రామంలో ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వసంతరావు, మునిగడప సర్పంచ్ కొలిచెలిమ బాల్‌లక్ష్మి అయిలయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు స్వామి, పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీను, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సుధాకర్, హరిగౌడ్, ఏఈఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

### -ఏఓ నాగేందర్‌రెడ్డి

**మర్కుక్, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త):**

అకాల వర్షాలతో పంటలను నష్టపోకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మర్కుక్ మండల వ్యవసాయాధికారి టి.నాగేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వరి పొలాలు, ఆయిల్‌ఫామ్ తోటలను ఏఓ నాగేందర్‌రెడ్డి ఉద్యాన శాఖ అధికారి సౌమ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పొలాలు పాలు పోసుకునే దశ నుంచి గింజ గట్టి పడే దశలో ఉన్నాయని, ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల వల్ల కాండం కుళ్ళిపోవడం, గింజ నల్లబడడం జరిగే అవకాశం ఉందన్నారు. కావున రైతులు నేలపై ఒరిగిన వరి పంటను పైకి లేపి జడ చుట్లు వేసుకోవాలని, గింజ గట్టి పడే దశలో ఉండే వరిపై 50 గ్రాముల ఉప్పును లీటర్ నీటితో కలిసి పిచికారి చేసినట్లయితే గింజ రంగు మారదన్నారు. వరి పూత, పాలు పోసుకునే దశలో ఉన్నట్లయితే హెక్సాకొనజోల్ లేదా ప్రాఫికొనజోల్ అనే మందును ఒక గ్రాము లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రజినీకాంత్, విష్ణువర్ధన్, రైతులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

### -బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు

**హుస్నాబాద్,ఏప్రిల్25,ప్రభాతవార్త**

హుస్నాబాద్ మార్కెట్‌యార్డులో వెంటనే మక్కల కొనుగోల్లు ప్రారంభించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత 2,3 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు చేతికొచ్చిన పంటలు నాశనపై రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులను దళారులు నిలువు దోపిడి చేస్తున్నారన్నారు.మార్కెట్ కమిటి కార్యదర్శి దళారులతో కుమ్మకై మార్కెట్‌లోనే వేలంపాట పాడుతూ తక్కువ దరలకు మక్కలను గొలుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ విషయంపై మార్కెట్ చైర్మెన్ వెంటనే స్పందించి మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**బెజ్జంకి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :**

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ అధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డును సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పరుశరాములు, ధర్మారెడ్డి, మహేష్, చరణ్‌లాడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు**

మండల పరిధిలోని గుండారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహకులు చూసుకోవాలన్నారు. గన్నీ బ్యాగులు, టార్పిన్ల కొరత లేకుండా చూడాలన్నారు. అనంతరం గుండారం గ్రామంలో రేణుక ఎల్లమ్మ బోనాలకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. అయన వెంట పార్టీ నాయకులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేల రాలిన పంటలను పరిశీలించిన బిజెపి నాయకులు

**కోహెడ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :**

వడగండ్లవానతో రైతులు పంటలు నష్టపోయి ఇబ్బందులు పడుతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం పార్టీ సంబరాలు చేసుకోవడం సరికాదని బిజెపి నాయకులు హౌజ్ పేడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు. మండల పరిధిలోని తీగులకుంటపల్లిలో గ్రామంలో నేలరాలిన మామిడి తోటలను, వరి పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులను ఓదార్చారు. నష్టపోయిన పంటల వివరాలను వెంటనే సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం అందించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులను అదుకునేలా చూడాలన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన రైతు లక్ష్మారెడ్డిని పరామర్శించి ట్రాన్స్‌ఫార్మర్ వైర్ తెగిపడడంతో మొక్కజొన్న, స్ప్రింక్లర్ల పైపులు కాలిపోవడంతో బాధిత రైతును ప్రభుత్వం అదుకోవాలన్నారు. అయన వెంట పార్టీ నాయకులు ఖమ్మం వెంకటేశం, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాగుల రాజు, నర్సింహ్మారెడ్డి, రాజు, కిష్టారెడ్డి, కనకరాజు, గణపతిరెడ్డి, రాజయ్య, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పద్మారావునగర్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

సికింద్రాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : బన్సీలాల్ పేట డివిజన్‌లోని పద్మారావునగర్ హమాలిబస్తీలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి మహేష్, డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం



స్థానిక సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి

నిజాంపేట్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 18వ డివిజన్ సాయి అనురాగ్ కాలనీలో కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా స్థానికుల కాలనీలోని వైకుంఠ ధామం ప్రహరీ గోడకు మరమ్మత్తులు చేయించాలని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి పునర్నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అసంపూర్తిగా మిగిలిపోయిన భూగర్భ డ్రైనేజీ, రోడ్ల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది



బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తున్న సోమశేఖర్ రెడ్డి

జీడిమెట్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆర్‌జీకే 127,132, తెలుగుతల్లి నగర్, మైత్రినగర్, సంతోష్‌నగర్,కృషి కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ జెండాలను మంగళవారం కార్పొరేటర్ హేమలతారెడ్డి తనయుడు సోమ శేఖర్‌రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని, పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, శివగౌడ్, దేవి, కృష్ణ, గణేష్, పాషా, నరేందర్‌రెడ్డి, జహంగీర్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు : పుస్తె శ్రీకాంత్



పురానాపూల్‌లో జరిగిన జెండా పండుగలో పాల్గొన్న బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీకాంత్,నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషీ,పెండ్యాల లక్ష్మణరావు,మల్లిఖార్జున్ యాదవ్,నిమ్మగడ్డ రమేష్

చార్మినార్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : పార్టీకి కార్యకర్తలే బలమని,దేశంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి పుస్తె శ్రీకాంత్ అన్నారు.పురానాపూల్‌లో మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఎగురు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి చెందిందని,ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం పురానాపూల్ నుంచి ర్యాలీగా బయలు దేరిన బిఆర్ఎస్ నాయకులు ఆజంపురలో జరిగిన చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషీ,మల్లిఖార్జున్ యాదవ్,పెండ్యాల లక్ష్మణ్‌రావు, తిరుపతి శివకుమార్,నిమ్మగడ్డ రమేష్,విష్ణుగౌడ్, గోపీ గౌడ్,మంజుల రాణి,గడ్డం సత్యనారాయణ పాల్గొన్నారు.

## తెలంగాణను మలేరియా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్లు, నర్సులు

హైదరాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాన్ని మలేరియా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి కోరారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సుల్తాన్‌బజార్, కోఠి, ఇసామియాబజార్ తదితర ప్రాంతాలలో జరిగిన అవగాహన ర్యాలీ సందర్భంగా ఆయన మాట్లాడారు. మలేరియా అనేది దోమకాటు ద్వారా మనుషులకు వ్యాపించే ప్రాణాంతకమైన వ్యాధి అని, రక్త మార్పిడి కలుషితమైన సూదుల ద్వారా కూడా వ్యాప్తి చెందుతుందని ఆయన చెప్పారు. తీవ్రమైన అలసట, మూర్ఛ లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, రక్తపు మూత్రం, కామెర్లు, అసాధారణ రక్తస్రావం వంటి తీవ్రమైన లక్షణాలు ఉన్నవారిలో మలేరియా వ్యాధి వస్తుందని ఆయన హెచ్చరించారు. మలేరియా వ్యాధి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అనేక చర్యలు చేపడుతున్నాయని, ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. దోమల బెడద నివారించడం, దోమలు ఉత్పత్తి కాకుండా, పెరగకుండా, నీరు నిల్వ లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజా, మలేరియా నివారణ అధికారులు వెంకటేశ్వర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, ఎఎన్ఎం సుహాసిని, ఇందిరా, పద్మ, సునీతా, రాధ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖలో అవినీతి అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలి

**ఎఐటియుసి నేత ఎస్.బాల్‌రాజ్ డిమాండ్**

సైఫాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: రాష్ట్ర కార్మిక శాఖలో జరిగిన అవినీతి అక్రమాలపై న్యాయ విచారణ జరిపి దోషులను అరెస్టు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక శాఖలో పనిచేస్తున్న అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధికి తూట్లు పోడుస్తున్నారని ఆయన ఆరోపించారు. గత 8 సంవత్సరాల్లో భవన నిర్మాణ కార్మికులకు న్యాయపరంగా చెల్లించిన డబ్బు 531 కోట్లు కాగా కేవలం ఈ ఏడాది 1417 కోట్లు సంక్షేమ బోర్డు నుంచి నకిలీ మరణ ధృవీకరణ పత్రాలతో చెల్లింపులు జరిపి వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డ దొంగలను తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సెస్ డబ్బులు వసూలు చేసే సందర్భంలో ఏడాదికి 300 కోట్లు ఖర్చుపెడుతున్నారంటే ఎంత అవినీతి జరిగిందో ఊహించుకోవచ్చునన్నారు. ఒక ఏడాదిలో 40,900 మంది కార్మికులు చనిపోయినట్లు నకిలీ ధృవపత్రాలతో అధికారులు తమ జేబులను నింపుకున్నారని వారిని అరెస్టు చేయాలని బాల్‌రాజ్ డిమాండ్ చేశారు.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయం

**ఠాకూర్ జీవన్‌సింగ్**

మెహిదీపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ప్రతినిధుల సమావేశాన్ని మంగళవారం లంగర్‌హౌస్‌లోని డిఫోర్ట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 12 తీర్మానాలను ప్రవేశ పెట్టి అమోదించడం జరిగింది. అనంతరం ఠాకూర్ జీవన్‌సింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు.రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల విదివిదానాలను ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలుసుకొని తమ రాష్ట్రాలలో అమలు చేస్తున్నారని తెలిపారు. దళితులు, బీసీలు, మైనార్టీలు, రైతులు సంక్షేమమే ధ్యేయంగా ముందుకెల్లడం జరుగుతుందన్నారు. కేంద్రప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపిస్తుందన్నారు. దర్యాప్తు సంస్థలను కేంద్రప్రభుత్వం నీర్వీయం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కావూరి వెంకటేష్, శేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్, తూముకుంట అరుణ్‌కుమార్, నరహరి చారి, పట్లూరి రఘు, చంద్రకాంత్, క్రిష్ణదాస్, శేఖర్‌యాదవ్ ఉద్యమకారులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాంపై చర్చ



యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రతినిధుల సభ యూసుఫ్‌గూడ డివిజన్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ దాసోజుశ్రావణ్, కట్టెల శ్రీనివాస్‌యాదవ్, తలసాని సాయికిరణ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాంపై చర్చించారు. దళితబంధు, మహిళా సంక్షేమం, తెలంగాణకు సీఎం కేసీఆర్ శ్రీరామరక్ష అని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి పట్ల బీజేపీ ప్రభుత్వం వైఫల్యాలు, ఐటి, ఎడ్యుకేషన్ వంటి సమస్యలపై తీర్మానాలను ప్రతిపాదించి ఆమోదించారు. కేంద్రమంత్రి అమిత్‌షా ముస్లీం రిజర్వేషన్ తొలగిస్తామనడం తప్పు అని ఇలాంటి చిల్లర మాటలు మానుకోకపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రాజకుమార్ పటేల్, దేదీప్యరావు, సీఎన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కోనేరు అజయ్, సంజీవ, ప్రదీప్, అప్పు ఖాన్,సంతోష్, కృష్ణమోహన్, మన్సూర్, నాయకులు విజయ్‌కుమార్, తన్నుఖాన్, విజయసింహా, షరీఫ్, నర్సింగ్‌దాస్, షరీఫ్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలకు చొరవ తీసుకుంటున్నా: పి.విజయారెడ్డి

ఖైరతాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: బస్తీల, కాలనీ లలోని స్థానిక ప్రజల కాంటాక్ట్‌తో మరింత చేరువ అవుతున్నామని కార్పొరేటర్ పి.విజయారెడ్డి పేర్కొ న్నారు. నియోజకవర్గంలో ఆమె 'పబ్లిక్ కాంటాక్ట్' కార్యక్రమం ద్వారా విజయారెడ్డి ఇప్పటికే బస్తీల, కాలనీల ప్రజలను కలుసుకోవడం జరిగిందన్నారు. స్థానికంగా ప్రధాన సమస్యలను పబ్లిక్ ద్వారా తెలుసు కోవడం, వాటిని సంబంధిత అధికార యంత్రాంగానికి తెలియచేయడం వల్ల ప్రజలకు మరింత చెరువవుతు న్నామన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యంగా స్థానికం గా బస్తీలు, కాలనీలు ముంపునకు గురవ్వకుండా, ప్రజ లు ఇబ్బందులకు గురికాకుండా ఉండడానికి ఇప్పటి నుంచే తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అదేవి ధంగా తాగే మంచి నీరు అందరికి అందేవిధంగా, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, విద్యుత్ వంటి పనులకు శ్రీకారం చుట్టామన్నారు.

## తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది

నిజాంపేట్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రాజీవ్ గృహకల్ప సమీపంలోని తెలుగు తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పార్టీ జెండాను కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్‌ల సహయ సహకారాలతో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వి వేకానంద్‌లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నార న్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించి కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ప్రతినిధుల సభకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, అరిగే ముత్యాలు, అశోక్, శ్రీను, సుధాకర్, ఎనుముల శ్రీను, జ్యోతి, నర్సింహ, బాలకృష్ణ, మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన కార్పోరేటర్

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం సనత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కెఎల్ఎన్ పార్కు వద్ద బిఆర్ఎస్ పార్టీ జండాను ఆవిష్కరించారు. అనంతరం మెహబూబా కాలేజీలో జరగనున్న ఆత్మీయ సమ్మేళనానికి ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, పుట్టాల శేఖర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సరఫ్ సంతోష్, బాలు, శ్రీనివాస్‌గౌడ్, తిమ్మప్ప, సురేష్, పురుషోత్తం, పుష్పలత, రుక్మిణిరెడ్డి, ఝాన్సీ, పద్మ, పావని తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు




ఆత్మీయ సమ్మేళనానికి బయలుదేరుతున్న పార్టీ శ్రేణులు

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : సికింద్రాబాద్ మెహబూబ్ ఫంక్షన హాల్లో జరిగే బిఆర్ఎస్ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి మంగళవారం అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, బిఆర్ఎస్ అమీర్‌పేట డివిజన్ అధ్యక్షుడు హనుమంతరావుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున పార్టీ శ్రేణులు, నాయకలు, కార్యకర్తలు 5బస్సులు, 10కార్లు, 50ద్విచక్రవాహనాలపై తరలివెళ్లారు.

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ నేతలు



ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్

ధర్నాచౌక్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: త్వరలో జరగబోయే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లను టీడీపీ నేతలు పరిశీలించారు. మంగళవారం టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్‌గౌడ్‌తో కలిసి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా సభా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధానకార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు శ్రీనివాస్‌నాయుడు, వల్లారపు శ్రీనివాస్, రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షులు శ్రీపతి సతీష్ పాల్గొన్నారు.

## బోరింగ్ మెకానిక్‌లను మిషన్ భగీరథ సూపర్‌వైజర్లుగా తీసుకోవాలి

**బోరింగ్ పంపు మెకానిక్ రాష్ట్ర అధ్యక్షులు పర్వతం భీష్మాచారి**

హైదరాబాద్, ఏప్రిల్ 25,ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న బోరింగ్ మెకానిక్‌లను మిషన్‌భగీరథ సూపర్‌వైజర్లుగా ప్రభుత్వం తీసుకోవాలని బోరింగ్ పంపు మెకానిక్ రాష్ట్ర అధ్యక్షులు పర్వతం భీష్మాచారి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు మెకానిక్‌లతో కలిసి మాట్లాడారు. గత 24ఏళ్లుగా దాదాపు 350మంది మెకానిక్‌లు రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎంపిడివోల పరిధిలో పనిచేస్తూ ఆయా మండల పరిదిలోని గ్రామాల్లో బోరింగ్‌లను రిపేర్ చేసేవాళ్లమని అయితే ఇటీవల త్ వ్యవస్థ మాయమైపోతుంటం ..వాటి స్థానంలో ఇంటింటికి మిషన్‌భగీరథ వస్తుండటంతో ప్రజలు బోరింగ్‌లను వినిగించకపోవడం వల్ల అధికారులు సైతం వాటితోపాటు తమను కూడా పట్టింకుకోవడం లేదని తద్వారా తమకు ఉపాధి లేకుండా పోతుందన్నారు. కావున ప్రభుత్వం స్పందించిన తమకు మిషన్‌భగీరథలో సూపర్‌వైజర్లుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు.

## బిజెపి నేత పవన్‌రెడ్డికి పితృవియోగం



బీరవెల్లి మధుసూదన్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకుడు బీరవెల్లి పవన్‌కుమార్‌రెడ్డికి పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి బీరవెల్లి మధుసూదన్‌రెడ్డి (74) మృతి చెందారు. గత కొంత కాలంగా మధుసూదన్‌రెడ్డి గుండె సంబంధించిన అనారోగ్య సమస్యతో మలక్‌పేటలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. సోమవారం అర్ధరాత్రి మధుసూదన్‌రెడ్డి తుదిశ్వాస విడిచారు. వ్యవసాయదారుడైన మధుసూదన్‌రెడ్డికి భార్య పూలమ్మ, ముగ్గురు కుమారులు పవన్‌కుమార్‌రెడ్డి, శ్రావన్‌కుమార్‌రెడ్డి, దిలీప్‌కుమార్‌రెడ్డిలు ఉన్నారు. సూర్యపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం, నెమ్మికల్ గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి నగరంలో స్థిరపడ్డారు. ఆయన మృతికి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌లు తీవ్ర సంతాపం తెలిపారు. బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, కార్పొరేటర్లు ఎన్.అమృత, పద్మా వెంకటరెడ్డి, గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ బి.వెంకటరెడ్డి, బిజెపి నేతలు శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంబర్‌పేట హిందూ శ్మశానవాటికలో మధుసూదన్‌రెడ్డి అంత్యక్రియలను ఆయన పెద్దకుమారుడు పవన్‌కుమార్‌రెడ్డి నిర్వహించారు.

## దర్గాకు వచ్చిన ఇద్దరు చిన్నారుల అదృశ్యం



జవహర్‌నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: దర్గాను దర్శించుకునేందుకు కుటుంబ సభ్యులతో వచ్చిన ఇద్దరు చిన్నారులు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట ఓల్డ్ పాటిగడ్డకు చెందిన ఆరుట్ల బాలరాజ్ భార్య ఇద్దరు కుమారులు గణేష్ (11), రాకేష్ కుమార్ (6) లతో నివాసం ఉంటున్నాడు. అనారోగ్య సమస్యలతో బాలరాజ్ కుటుంబ సభ్యులతో ఈ నెల 20న కౌకూర్ దర్గాకు వచ్చి అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 23న మధ్యాహ్నం తన కుమారులు గణేష్, రాకేష్ కుమార్ లు ఎవరికి చెప్పకుండా అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఎంతకు తిరిగి రాకపోవడంతో బాలరాజ్ చుట్టుపక్కల , దర్గా పరిసర ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో బాలరాజ్ జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## భర్త, అత్తమామల వేధింపులకు మహిళ ఆత్మహత్య



ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న జ్యోతి

జవహర్‌నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : భర్త, అత్తమామల వేధింపులతో ఓ మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... దమ్మాయిగూడ సాయి చంద్ర కాలనీలో నివసించేదున్న శ్ శ్రీనుబాబు బిల్డర్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. ఇతనికి జ్యోతి (43)అనే మహిళతో కులాంతర వివాహం చేసుకున్నాడు. కూతురు, కుమారుడు ఉన్నారు. కాగా గత కొన్ని రోజులుగా జ్యోతిని భర్త, అత్తమామలు వేధింపులకు గురి చేస్తున్నారు. దీంతో ఈనెల 4న జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేయగా పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకుని కేసును వాపస్ తీసుకుంది. తిరిగి 11 రోజుల తర్వాత తన భర్త వద్దకు వచ్చిన జ్యోతికి మళ్లీ వేధింపులు మొదలయ్యాయి. దీంతో ఈనెల 24న సాయంత్రం గదిలోకి వెళ్లి గడియ పెట్టుకొని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో మృతురాలు జ్యోతి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గండిపేట మండలంలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో గులాబీ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

నార్సింగి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : గండిపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. సీఎం కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి... బీఆర్ఎస్ జిందాబాద్... అంటూ నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అన్ని కాలనీలు, బస్తీలలో ఉన్న ప్రధాన కూడళ్లు గులాబీ మయంగా మారిపోయాయి.

**బండ్లగూడ కార్పోరేషన్‌లో :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో మేయర్ మహేందర్‌గౌడ్, పార్టీ అధ్యక్షులు సురేష్‌గౌడ్, సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, గోపాల్ ముదిరాజ్, నాగరాజు, కార్పోరేటర్లు చంద్రశేఖర్, పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్‌గౌడ్ తదితరులు గులాబీ జెండాలను ఆవిష్కరించారు. అలాగే నార్సింగి మున్సిపాలిటీలో గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్.నర్సిహ్మా, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు జి.శివారెడ్డి, సునీత గణేష్, విజేత యాదవ్, పత్తి శ్రీకాంత్, పత్తి ప్రవీణ్ తదితరులు బిఆర్ఎస్ జెండాలు ఎగురవేశారు. మణికొండలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు బి.శ్రీరాములు పలువురు కౌన్సిలర్లు గులాబీ జెండాలను ఎగురవేశారు.

## తెలుగు విశ్వవిద్యాలయ నూతన ప్రాంగణంలో మహనీయుల విగ్రహాలు నెలకొల్పుతాం



విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పిస్తున్న కిషన్‌రావు, రమేష్, విద్యార్థులు

నాంపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : నగరంలోని బాచుపల్లిలో సువిశాల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ నూతన ప్రాంగణంలో మహనీయుల విగ్రహాలను నెలకొల్పుతామని విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు ప్రకటించారు. ఏప్రిల్ మాసంలో జన్మించిన ప్రముఖ సామాజిక చైతన్యమూర్తుల జయంతులను ప్రతీయేడాది 'మహనీయుల జయంతోత్సవం' పేరిట విశ్వవిద్యాలయ విద్యార్థులచే నిర్వహించడం ఆనవాయితీగా రావడంపట్ల ఆయన ఆనందాన్ని తెలియజేస్తూ మంగళవారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో నిర్వహించిన మహనీయుల జయంతోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి బాబూ జగ్జీవన్‌రాం, డా. బి.ఆర్.అంబేద్కర్, జ్యోతిబాపూలే చిత్రపటాలకు, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో విగ్రహాలకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, విద్యార్థులతో కలిసి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగిస్తూ విద్యార్థులను అభినందించారు. వక్తలుగా జి.శ్రీనివాస్, రాజునాయక్, బి.సుదర్శన్‌లు పాల్గొనగా, కార్యక్రమానికి పి.రమేష్ సమన్వకర్తగా వ్యవహరించారు.

## పార్టీల మనుగడకు కార్యకర్తలే పునాది : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్




మహబూబ్ కళాశాలలో సనత్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట,ఏప్రిల్ 25 ప్రభాతవార్త: ఏ రాజకీయ పార్టీ మనుగడ సాధించాలన్నా కార్యకర్తలే పునాది అని, అలాంటి కార్యకర్తలే భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీకి కొండంత అండని రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి దాసోజు శ్రావన్, ఎసికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్‌లు తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని మహబూబ్ కళాశాలలోని ఎస్‌వి.ఐటీ ఆడిటోరియంలో నిర్వహించిన సనత్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రతి నాయకుడికి,ప్రతి కార్యకర్తకు ఎంతో గౌరవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కురుమ హేమలత, కొలను లక్ష్మి, మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్లు అకులరూప, అత్తెల్లి అరుణ గౌడ్, శేషుకుమారి, ఉప్పల తరుణి, ఆయా డివిజన్ల బిఆర్ఎస్ అధ్యక్షులు గుర్రం పవన్‌కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కొలను బాల్‌రెడ్డి, పి.ఎల్.శ్రీనివాస్, అశోక్ యాదవ్, జయరాజ్, సరాఫ్, సంతోష్, ఫయిం పాల్గొన్నారు.

**చిక్కడపల్లి..** దేశంలో బిజెపి పార్టీకి కులమతాలపైన రాజకీయాలు తప్పవేరే ఎజెండా లేదని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ముషీరాబాద్ నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో జరిగింది. ముఖ్యఅతిథులుగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యేముఠాగోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు బి.రాంబాబుయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ బిజెపి పార్టీపై, మోదీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. జిహెచ్ఎంసి పూర్వ స్టాండింగ్ కమిటీ పూర్వ సభ్యులు వి.శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేతలు ముచ్చకుర్తి ప్రభాకర్, రామ్‌నగర్, గాంధీనగర్, అడిక్‌మెట్,కవాడీగూడ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజెస్, ఎం.రాకేశ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, వల్లాల శ్యామ్‌యాదవ్, బిఆర్ఎస్ నేతలు వెంకటకృష్ణ, ఎం.దామోదర్‌రెడ్డి, మాజీకార్పొరేటర్ టి.రవీందర్, రేషమల్లేష్, సిరిగిరిశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధనకై ఉద్యమించాలి : ఎం.నర్సింహా పిలుపు

**మే-డే ర్యాలీని విజయవంతం చేయాలి**



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎం.నర్సింహా

సైఫాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: 137 సంవత్సరాల క్రితం కార్మిక వర్గం పోరాడి తమ హక్కుల సాధనకై రక్తాన్ని చిందించి హక్కులను సాధించుకోవడం జరిగిందని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా చెప్పారు. అలాంటి 8 గంటల పనివిధానాన్ని కేంద్రం తోలగించి 12 గంటలు పని విధానాన్ని ప్రవేశపెట్టేందుకు చట్టాలను రూపొందిస్తున్నదని ఆయన ఆరోపించారు. ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం ఐక్యం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంగళవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన ఎఐటియుసి కార్యాలయంలో మే-డేకి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల పొట్టలు కొట్టి యాజమాన్యాలకు మేలు చేస్తున్నదని ఆరోపించారు. ఈ విధానానికి వ్యతిరేకంగా చికాగో అమర వీరుల పోరాట స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలని కోరారు. ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి మాట్లాడుతూ మే-డే రోజున కార్మిక వాడల్లో ఎర్ర జెండాలను ఎగరవేయాలని, హిమాయత్‌నగర్ ఎఐటియుసి కార్యాలయం నుంచి భారీ ర్యాలీ కొనసాగుతుందని, ఈ ర్యాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు చెట్టుకింద శ్రీనివాస్, పి.వెంకటయ్య, బోడ్డుపల్లి కిషన్, వెంకటస్వామి, భిక్షపతి, రాజమౌళి, హసినా, ఆర్.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఒంటికాలిపై నిల్చుని సమ్మె చేస్తున్న విఓఏలు

## విఓఏల వినూత్న సమ్మె

**ఝరాసంగం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** విఓఏలు తమ న్యాయమైన 9 డిమాండ్ల సాధన కోసం సోమవారం వినూత్న రీతిలో సమ్మె నిర్వహించారు. మండల కేంద్రమైన ఝరాసంగంలో విఓఏలు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విధితమే. సోమవారం విఓఏలు ఒంటికాలిపై నిచ్చుని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విఓఏల సంఘం అధ్యక్షురాలు పద్మారాణి, కార్యదర్శి నింమ్మ, ప్రధాన కార్యదర్శి ఖాజమియా, కోశాధికారి వసంత్‌లు మాట్లాడుతూ తమకు 25వేల రూపాయల కనీస వేతనం అందించాలన్నారు. రూపాలయలు 10 లక్షల సాధారణ, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కార్డులు జారీ చేయాలన్నారు. గ్రామ సంఘంతో గ్రేడింగ్‌తో సంబందం లేకుండా ప్రతి నెత వేతనాలు అందించాలన్నారు. తమతో ఆన్‌లైన్ పనులు చేయించకూడదనాని, అర్హులైన విఓఏలను సిసిలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవం



వార్షికోత్స వం జరుపుకుంటున్న దృశ్యం

**సదాశివపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మల్కాపూర్‌లో చింతల్ కలర్స్ ఈ కిడ్స్ పాఠశాలలో సోమవారం విద్యార్థులు వార్షికోత్సవ వేడుకలను ఆనందోత్స వాలతో ఘనంగా జరుపుకున్నారు. వార్షికోత్సవ కార్యక్రమానికి విద్యార్థులు రంగు రంగు డ్రెస్సులు ధరించి తమ తల్లిదండ్రులతో చేరుకోగా పాఠశాల పూర్వవిద్యార్థులు సైతం కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠవాల కరస్పాండెంట్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తులో ఆటలు, పాటలు, సాంస్కృతి కార్యక్రమాలు కీలకం అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందిచడమే పాఠశాల లక్ష్యం అన్నారు. వార్షికోత్స వాన్ని పురష్కరించుకుని ఏర్పాటు చేసిన ఆటలపోటీల్లో ప్రతిభ చాలిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

### ఎల్‌ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



ఎల్‌ఓసి చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**కంగ్టి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురైన వ్యక్తి కార్పోరేట్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందుకునేందుకు గాను సోమవారం నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఎల్‌ఓసి చెక్కును అందచేశారు. మండలంలోని ఎంజేకూరి గ్రామానికి చెందిన సంగమ్మ మెరుగైన చికిత్స అందుకునేందు 1 లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కును అందేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పర్ పాటిల్ అంబాదాస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సంగమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారాన్ని త్వరగా అందించాలి

**-టిఎస్ మంజీర రైతు సమాఖ్య అధ్యక్షులు పృథ్వీరాజ్**



విలేఖరులతో మాట్లాడుతున్న తెలంగాణ మంజీర రైతు సమాఖ్య బాధ్యులు

**సదాశివపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో భారీ వర్షాలకు పంటలు నీటిపాలైనాయని, బాధిత రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కొల్కూర్ గ్రామంలో సదశివుడి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గత మాసంలో వడగండ్లకు, అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని, అయినా నేటి వరకు రైతులను ఆదుకున్నది లేదని విచారం వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే సమయం ఆసన్నమవుతున్నా రైతుల పంట రుణాలనూ మాఫీ చేయకపోవడం ఏమిటని . రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందించి ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సమాఖ్య బాధ్యులు, రైతులు యం సంగిశెట్టి, శేఖర్, జలీల్, మస్తాన్, రవిం దర్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి సిపిఐ ప్రజాచైతన్య యాత్ర

**-సిపిఐ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్**

**జహీరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ఈ నెల 25వ తారీఖు నుంచి సిపిఐ ప్రజా చైతన్య యాత్రను నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్ సూచించారు. మే 3వ తేదీ వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజలను చైతన్య వంతులను చేయడమే యాత్ర ముఖ్య ఉద్ధేశమన్నారు. ప్రజాచైతన్య యాత్రలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని జలాలుద్దీన్ సూచించారు.

## ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి పరామర్శ

**నిజాంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం రోజున బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి స్వామిగౌడ్‌ని మరియు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రిటైర్డ్ విఆరవో రామ కృష్ణారెడ్డి కుటుంబాన్ని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు, నిజాంపేట గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీనరసింహులు, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్, పిఎస్‌సిఎస్ చైర్మెన్ బాపురెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### మదర్‌హుడ్ హాస్పిటల్ వర్చువల్ నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ ఆరంభం

దేశంలో సుప్రసిద్ధ ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్స్ నెట్వర్క్ మదర్‌హుడ్ హాస్పిటల్స్ భారతదేశ వ్యాప్తంగా 10 నగరాల్లో 21 హాస్పిటల్స్‌ను నిర్వహిస్తోంది. ఈ సంస్థ ఇప్పుడు వినూత్నమైన రిమోట్ మానిటరింగ్ టెక్నాలజీ మరియు సిస్టమ్ను వర్చువల్ లైఫ్సే వింగ్ నియోనాటల్ కేర్‌ను తగినంతగా నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు సదుపాయాలు లేని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని నర్సింగ్ హోమ్లు మరియు హాస్పిటల్స్‌లో చేరిన నవజాత శివులు పొందవచ్చు.



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ దశరథ్

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్సై

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన పొంది ఉండాల్సి న అవసరం ఉందని ఎస్ఐ దశరథ్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని కరస్‌గుత్తి గ్రామంలో ప్రజలకు నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అపిరచిత వ్యక్తులతో ఫోన్‌లో అధికంగా మాట్లాడకూడని, వారి పోస్టులపై క్లిక్ చేయవద్దన్నారు. తమ బ్యాంక్ వివరాలను ఎట్టి పరిస్థితిలోనే ఫోన్‌లో సమాచారం అందించకూడదన్నారు. లక్షలు వస్తున్నాయని నమ్మబలుకుతారని, అందుకు స్పందిస్తే తమ బ్యాంక్‌లోని బ్యాలెన్స్ ఖాళీ కావడం తధ్యమని, అందుకు ఫోన్‌లో ఎవరికి తమ ఓటిపి, బ్యాంక్ వివరాలు చెప్పకూడదన్నారు. గ్రామ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు గురుస్వామి, అశోక్ పాటిల్, శివరాజ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మినగర్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా

**పాపన్నపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లక్ష్మినగర్ గ్రామంలో కొత్తపల్లి సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా గ్రామ సర్పంచ్ అనురాధా ఏడుకొండలుతో కలిసి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ రమేష్ గుప్త మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి వరిలోతాళ్లు, పోల్లు లేకుండా కేంద్రానికి తరలించాలని రైతులకు సూచించారు. రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తరుగు విషయంలో రైతులకు నష్టాలు రాకుండా చూడాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. క్యాక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న మిన్పూర్ వాసికి సన్మానం



డాక్టరేట్ అందుకున్న మిన్పూర్ వాసిని సన్మానిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** డాక్టరేట్ పట్టాను అందుకున్న మండలంలోని మిన్పూర్ గ్రామానికి చెందిన బి దేవయ్యను సోమవారం ఘనంగా సన్మానించారు. ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్‌ను దేవయ్యకు ప్రధానం చేశారు. అర్ధశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్‌జి రామకృష్ణ పర్యవేక్షణలో ఎఫెక్టివెన్స్ ఆఫ్ ఎంజిఎన్ఆర్ఈజిఏ: ఏకేస్ స్టడీ ఆఫ్ మెదక్ జిల్లా అనే అంశంపై పరిశోధన పూర్తి చేసిన దేవయ్యకు పిహెచ్‌డి పట్టాను అందచేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. దేవయ్య ఉస్మానియాలో ఎంఏ బిఎడ్ పూర్తి చేశారు. చిన్న వయసులోనే మిన్పూర్‌కు గ్రామ సర్పంచ్‌గా సేవలు అందించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పలు రకాల కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ సాధన కోసం క్రియాశీలకంగా పని చేశారు. కొన్నాళ్ల జర్నలిస్టుగా సైతం సమాజానికి సేవలు అందించారు. మండలంలోని పొడ్చన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. పిహెచ్‌డి పట్టాను అందుకున్న దేవయ్యను ఉపాధ్యాయులు, గ్రామస్థులు, స్నేహితులు, సన్నిహితులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఏడిపి భీమయ్య సూచన**



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిడి భీమయ్య

**పాపన్నపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందచేస్తున్న పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఏపిడి భీమయ్య సూచించారు. సోమవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో భీమయ్య మాట్లాడుతూ రెండో విడత గొర్రెల పంపిణి కార్యక్రమంలో భాగంగా 524 యూనిట్లు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. లబ్దిదారులు చెల్లించాల్సి న వాటా డబ్బులను కలెక్టర్ బ్యాంక్ ఖాతాలో జమచేయాలని సూచించారు. అర్హుల ఎంపిక పారదర్శకంగా కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి నాగార్జున, ఎంపిఓ లక్ష్మి కాంత్‌రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధనర్రెడ్డి, ఎంపిటిసిల సంఘం అధ్యఓఉలు కుబేరుడు, జేవిఓ గోపాలన, వీఏ నవీన్, సర్పంచ్‌లు, గొర్రెల కాపరులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రతినిధుల మహాసభకు తరలిరండి

**-పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**

**రామచంద్రాపురం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అవిర్భావ వేడుకల్లో భాగంగా మంగళవారం పటాన్‌చెరులో నిర్వహించనున్న మహాసభను విజయవంతం చేయాల్సి న అవసరం పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం తెల్లాపూర్ మున్సి పల్‌తో పాటు రామచంద్రాపురం, భారతీ నగర్ డివిజన్‌ల ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మహాసభ వేడుకలను జయవంతం చేయాలని వినతి చేశారు. కార్పోరేటర్‌లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య యాదవ్, పార్టీ మున్సి పల్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



డిపిఓకు వినతి పత్రం అందచేస్తున్న ఇంద్రకరర్ పంచాయితీ బాధ్యుల దృశ్యం

## విలువైన స్థలాన్ని గ్రామ పంచాయతీకి అప్పగించాలి

**-డిపిఓకు ఇంద్రకరణ్ పంచాయితీ బాధ్యుల వినతి**

**కంది, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మండలంలోని ఇంద్రకరణ్ గ్రామంలోని విలువైన భూమి కబ్జా కాకుండా పంచాయితీకి అప్పగించాలని జిల్లా పంచాయితీ అధికారికి గ్రామ పంచాయితీ బాధ్యులు సోమవారం వినతి పత్రం అందచేశారు. డిపిఓక అందచేసిన వినతి పత్రం ప్రకారం... గ్రామంలో జిపిఆర్ వెంకన్‌ను 2001లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వెంచర్‌లో 10 శాతం భూమిని రోడ్డు, పార్కుల కోసం స్థలాల్ని గ్రామ పంచాయితీకి రిజిస్టర్ చేయలేదన్నారు. జిపిఆర్ వెంచర్ గ్రామ పంచాయితీ ఆదీనంలో ఉందన్నారు. గ్రామానికి చెందిన కొందరు ఖాళీగా సర్వేనంబర్ 104లో ఉన్న పార్కు స్థలంను కొందరు ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. అక్రమ ఆక్రమణకు అడ్డుకున్న తమపై పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారని, పోలీసులు తమపై ఒత్తిడి తెస్తున్నారుని విచారం వ్యక్తం చేశారు. విలువైన స్థలం ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు సదరు స్థలాన్ని గ్రామ పంచాయితీ ఆధీనంలోకి ఇవ్వాలని వారు వినతి చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు 1, 7, 9, 10, 12 వార్డు సభ్యులు కెపి రెడ్డి, జైపాల్, ఎస్ అమృత, ఏ యాదమ్మ, జి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా బారాస ఆవిర్భావ దినోత్సవం

**-తొమ్మిదేండ్ల పాలనలో సంక్షేమాన్ని వివరిస్తాం**

**-12 తీర్మాణాలు ప్రవేశపెడతాం : ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, ఏప్రిల్24 ప్రభాతవార్త:**

భారాస ఆవిర్భావ దినోత్సవాన్ని వెస్లీ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి తెలిపారు. తొమ్మిదేండ్ల భారాస పాలనలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఈ వేదికగా వివరించనున్నట్లు తెలిపారు. సోమవారం మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నేతృత్వంలో ఈ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 150 గ్రామాల్లో ఉదయం 8 గంటలకే పార్టీ జెండాను ఎగురవేసి నాలుగు వేల మంది ప్రతినిధులు మెదక్ సాయి బాలాజీ గార్డెన్ వద్దకు రానున్నారని, అక్కడి నుండి ర్యాలీగా వెస్లీ కళాశాల గ్రౌండ్ వద్ద సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఈ తొమ్మిదేండ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించనున్నామన్నారు. ఈ ప్రతినిధుల సభలో 12 తీర్మాణాలు ప్రవేశపెడతామన్నారు. ప్రతి సంవత్సరం ఆవిర్భావ సభ హైదరాబాద్ కేంద్రంగా జరిగేదని, కానీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గం వారీగా సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2014 కంటే ముందు తెలంగాణ పరిస్థితి ఏ విధంగా ఉండేది, కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి ఏ దిశలో పయనిస్తుందో తెలుపనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో తీర్మాణాల తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, నియోజవర్గం వారిగా ప్రతినిధులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సి పల్ చైర్మన్ చంద్రపాల్, ఏడుపాయల చైర్మన్ బాలాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్, పాపన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, కౌన్సి లర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

## మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎ, మల్లేషం,కడారి నాగరాజు**

**నర్సా పూర్, ఎప్రిల్ 24.ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్స వాన్ని ప్రపంచ దేశాల్లోని కార్మిక వర్గం ఉత్సా హంగా నిర్వహించుకునే ఈ పండగ మే డే అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎ, మల్లేషం,కడారి నాగరాజు లు పేర్కొన్నారు. సోమవారం నర్సా పూర్‌లోని సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యక్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాలు ప్రాణ త్యాగాల ద్వార సాధించుకున్న కార్మిక హక్కులు నేడు మోడి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పోరేట్, పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తు కార్మికుల నడ్డి విరుస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోర్టును తీసుకొచ్చాడని మండిపడ్డారు.మోడి ఈవిదంగా పాలన చేస్తె రానున్న ఎన్నికల్లో కార్మికులు తగిన బద్ధి చెబుతారని అన్నారు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా మేడే ఉత్స వాలు వారం రోజుల పాటు నిర్వమిస్తున్నట్లు తెలిపారు. మే డే ఉత్స వాల్లో బాగంగా అన్ని ప్రాంతాల్లో జెండావిష్కరణ లు చేయాలన్నారు.ఈ మేరకు మే డే ఉత్స వాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మహేశ్, చంద్రయ్య, శంకరయ్య, శ్రీశైలం, అనిత, దాసు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మల్లేషం,కడారి నాగరాజు తదితరులు



పోచమ్మకు బోనాలు తీసుకెళ్తున్న దృశ్యం

## కోహెడలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

**కొహేడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కోహెడలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు అధ్వర్యంలో సోమవారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద యెత్తున్న దప్పు చప్పుళ్లతో బోనాలు ఊరేగింపు తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ తల్లి గ్రామ ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు. పాడి పంటలతో రైతులు, ప్రజలు సుఖ:సంతోషాలతో జీవించాలన్నారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు రేవోజు సదానందం, తిప్పారపు నరసింహస్వామి, ఉల్లేంగుల గూడూరి రవీందర్, మల్లేశం, రాములు, శ్రీనివాస్, చిన్న లింగాచారి, సదానందం, నరేష్, లక్ష్మీనారాయణ,అంజనేయులు, శ్రీనివాస్, స్వామి, కనకయ్య, చిన్న స్వామి, యాదగిరి, రమేష్, హరీష్, భూపాల్‌చారి, మైపాల్, మహిళలు, విశ్వబ్రాహ్మణలు తదితరులు పాల్గొన్నారు.

### నష్టపోయిన పంటలను పరిశీలించిన : బిజెపి నాయకులు



వడగళ్ల వానతో నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

**కొమురవెల్లి, ఏప్రిల్ 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్, కొమురవెల్ల, పోసాన్‌పల్లి, గురువన్నపేట గ్రామాలలో ఇటీవల కురిసిన వడగళ్ల వానతో నష్టపోయిన పంటలను బిజెపి రాష్ట్ర నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మైపాల్‌రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొలిపాక రాజు, జనగామ అసెంబ్లీ కో-కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు వల్లపురెడ్డి వెంకటరెడ్డిలు సోమవారం పరిశీలించారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజు, రామస్వామి, వెంకటేశంగౌడ్, దీటి రాజు, శ్రీనివాస్‌గౌడ్,బాబు, మహేష్‌గౌడ్, రాజు, శివ, కమలాకర్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయానికి కేటాయించిన స్థలం అక్రమణ తగదు



ఆంజనేయస్వామి ఆలయం వద్ద సమావేశ మయిన గ్రామస్తులు

**నర్సా పూర్, ఎప్రెల్ 24.ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో గతంలో ఆంజనేయస్వామి ఆలయానికి కేటాయించిన స్థలం అక్రమణ చేయడం తగదని గ్రామస్తులు తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆంజనేయస్వామి ఆలయం వద్ద గ్రామస్తులు సమావేశమై మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉన్నఈ ఆలయానికి గ్రామానికి చెందిన పట్టాదారు గ్రామస్తుల సూచనల మేరకు గతంలో ఆంజనేయస్వామి ఆలయానికి కేటాయించారని తెలిపారు ఈ కేటాయించిన స్థలంలో గ్రామస్తులు ప్రతియేటా జరిగే బతుకమ్మల పండగకు బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటలను అడేవారని అంతేగాక ఆంజనేయస్వామి ఆలయం చుట్టు ప్రదక్షణలు చేయడానికి కూడ స్థలం ఉండేదని గ్రామస్తులు తెలిపారు. అయితే ఈ మధ్యకాలంలో సదరు పట్టాదారు వచ్చి తిరిగి ఆలయానికి కేటాయించిన స్థలం కొంత వరకు స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నించి చదును చేశాడని వారు తెలిపారు.ఈ ఆలయానికి ఇచ్చిన స్థలాన్ని తిరిగి మళ్లి ఆక్రమించుకోవాలని చూడటం తగదని ఇది మంచి పద్ధతి కాదని గ్రామస్తులు అన్నారు. అదేవిదంగా ఈ సమీపంలోనన్న పంటపొలాలున్న రైతులు వెళ్ళె దారిని కూడ లేకుండా చేశారని వారు ఆరోపించారు. ఈ మేరకు గ్రామస్తుల సౌకర్యం కోసం గతంలో ఇచ్చిన స్థలాన్ని తిరిగి ఆంజనేయస్వామి ఆలయానికి ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అమలు

**-ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ**

**శివ్వంపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గంగాయపల్లిలో సోమవారం కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు, శివ్వంపేట ఎంపిపి కల్లూరి హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారందరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ పాల్గొన్నారు.

# అరుదైన గొంతు ఆపరేషన్ చేసిన వైద్యులు

**అరగంటలో చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన వైద్యులు**

**అభినందించిన మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** తీవ్రమైన గొంతు నొప్పితో బాధపడుతూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న ఓ అమ్మాయికి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ అసుపత్రిలో వైద్యులు శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట పట్టణంలోని మైత్రివనంలో నివాసముంటున్న మమత అంజనేయులు కూతురు కీర్తన(18) గొంతు సమస్యతో బాధపడుతుంది. గత నెల రోజుల క్రితం సికింద్రాబాద్‌లోని యశోధ అసుపత్రిలో లక్షలు ఖర్చు చేసిన గొంతు వ్యాధి నయం కాలేదు. దీంతో కీర్తన గొంతు నొప్పితో పాటు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారడంతో మళ్లి యశోద అసుపప్రతికి వెళ్లి వేలు ఖర్చు చేసుకున్నారు. సోమవారం ఒక్కసారి అమ్మాయికి అక్సి జన్ లెవల్ పడిపోచి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా మారడంతో తల్లిదం డ్రులు వెంటనే సిద్దిపేట ప్రభుత్వా అసుపత్రికి తరలించారు. పరీక్షించిన ఈఎన్‌టి స్పెషలిస్ట్ ప్రొ॥ డాక్టర్ నాగరాజు వెంటనే తమ వైద్య బృందంతో కలిసి అత్యవసరంగా వెళ్లి అరగంటలోపే గొంతు(స్వరపేటిక)అపరేషన్ చేసి ప్రాణాలను కాపాడారు. సరైన సమయంలో అసుపత్రికి తీసుకరావడంతో ప్రాణాలను కాపాడామని డాక్టర్ నాగరాజు తెలిపారు. ఇలాంటి వ్యాధి లక్షల మందిలో ఒకరికి వస్తుందని అలాంటిదే కీర్తనకు వచ్చిందన్నారు.



యువతికి గొంతు ఆపరేషన్ చేసిన దృశ్యం

గొంతు అపరేషన్ చేసి తన కూతురు ప్రాణాలు కాపాడిన వైద్యులకు, కార్పోరేట్ స్థాయిలో వైద్య సౌకర్యం అందిస్తున్న మంత్రి హరీష్‌రావుకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ అసుపత్రి అనుబంధ మెడికల్ కళాశాల ప్రిన్సి పాల్ విమలాథామస్, సూపరింటెండెంట్ కిషోర్, డాక్టర్ ముజీబ్, అనస్తీషియా డాక్టర్ చందర్, వైద్యులు అనుపమ, సురేష్, సంతోష్, వైద్య బృందం పాల్గొన్నారు. కాగా అసుపత్రికి వచ్చిన అరగంటలోనే అపరేషన్ చేసి కీర్తన ప్రాణాలు కాపాడిన సిద్దిపేట ప్రభుత్వ వైద్యులు, సిబ్బందిని రాష్ట్ర అర్ధిక,అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అభినందించారు. ప్రభుత్వ అసుపత్రులను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.